

నర్సాపూర్: కౌడిపల్లిలో ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి



హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిని స్వగృహంలో కలిసి దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న రామాయంపేట బీఆర్ఎస్ శ్రేణులు



కొల్చారం: నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని కలిసి దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న కోనాపూర్ గ్రామస్తులు

# చెడుపై విజయానికి ప్రతీక దసరా

- అంబరాన్నంటిన విజయదశమి సంబురాలు
- ఆకట్టుకున్న రావణదహనం..
- వాడవాడలా శమీపూజ

మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల వ్యాప్తంగా విజయదశమి వేడుకలు, దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు, సద్దుల బతుకమ్మ ఉత్సవాలు శోభాయమానంగా జరిగాయి. విజయదశమి వేడుకలు సోమవారం భక్తిశ్రద్ధలతో ప్రజలు జరుపుకున్నారు. శమీ పూజలను నిర్వహించి జమ్మి ఆకులతో ఒకరికొకరు అలాయ్ బలాయ్ తీసుకొంటూ దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చెడుపై మంచి ఎల్లప్పుడూ విజయమే సాధిస్తుందన్న విశ్వాసానికి ప్రతీకగా ప్రతి ఏడాది విజయదశమి వేడుకలను ప్రజలంతా కలిసిమెలసి జరుపుకోవడం, అన్ని గ్రామాల్లో కోలాహల వాతావరణం కన్పించింది. చిలిపిచెడ్ మండలంలోని గౌతాపూర్‌లో ప్రధాన కూడలి వద్ద సోమవారం నిర్వహించిన 'జడకొప్పులాట' ఆకట్టుకున్నది. చేగుంట మండలంలోని ఇబ్రహీంపూర్‌లో బురుజుపై వేంకటేశ్వరస్వామి ఆలయ ధర్మరక్త గోల్కొండ కిషన్‌రావు దేశ్‌ముఖ్ జెండాను ఆవిష్కరించారు. రామాయంపేట పట్టణంలోని జాతీయ రహదారి వద్ద షామియానాలను ఏర్పాటు చేసి పాలపిట్ట దర్శనం కోసం భక్తులు బారులుదీరారు. మండలంలోని కోనాపూర్ గ్రామంలో గ్రామస్తులు శమ్మిచెట్టుకు పూజలు చేసి ఉట్టి కొట్టారు. గిరిజనులు తమ తండాల్లో బోనాలతో ఊరేగింపు చేపట్టారు. కొల్చారంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. – మెదక్ అర్బన్, రూరల్/వెల్దుర్తి/ చేగుంట/ నిజాంపేట/రామాయంపేట/చిలిపిచెడ్/పెద్దశంకరంపేట/అల్లాదుర్గ్/ చేగుంట/ నర్సాపూర్/కొల్చారం, అక్టోబర్ 24



సునీతారెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న కొల్చారం గ్రామస్తులు



నర్సాపూర్: బ్రాహ్మణపల్లిలో ఆయుధపూజ చేస్తున్న గ్రామస్తులు



నిజాంపేట: హనుమాన్ ఆలయం ఎదుట రావణ దహన దృశ్యం



రామాయంపేట:పాలపిట్టను దర్శించుకుంటున్న చైర్మన్ జితేందర్‌గౌడ్,స్థానికులు



చిలిపిచెడ్:గౌతాపూర్‌లో జడకొప్పులాట ఆడుతున్న గ్రామస్తులు





రామాయంపేట: షామియానాలో పాలపిట్ట, దర్శనం కోసం బారులుదీరిన జనం



వెల్దుర్తిలో రావణదహనం కార్యక్రమానికి హాజరైన భక్తులు



రామాయంపేట: దసరా బంగారం విక్రయిస్తున్న వ్యాపారులు



మెదక్ రూరల్: జమ్మి ఆకు తీసుకుంటున్న చిన్నారులు



నార్సింగిలో జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న జడ్పీటీసీ కృష్ణారెడ్డి, సర్పంచ్



చేగుంట: ఇబ్రహీంపూర్‌లో బురుజుపై జెండా ఆవిష్కరిస్తున్న వేంకటేశ్వరస్వామి ఆలయ ధర్మరక్త కిషన్‌రావు దేశ్‌ముఖ్



పెద్దశంకరంపేటలో జమ్మిచెట్టుకు పూజలు చేస్తున్న స్థానికులు



నర్సాపూర్: దసరా ఉత్సవాల్లో పాల్గొన్న పార్టీల నాయకులు



అల్లాదుర్గ్: జమ్మి చెట్టు వద్ద గ్రామస్తుల సందడి